ఏప్రిల్ నాటికి సుంకిశాల పూర్తి చేయాలి

జలమండలి ఎండీ అశోక్ రెడ్డి

సిటీబ్యూరో, మే 27 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌కు కృష్ణాజలాల తరలింపు కోసం చేపట్టిన సుంకిశాల ఇంటేక్ వెల్ పనులను వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి పూర్తి చేయాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన మెఘా ఇంజినీరింగ్ సీఈఓ, డైరెక్టర్, హైదరాబాద్ ఐఐటీ ప్రొఫెసర్లు, టీసీఎస్, గేట్ల ఎక్స్‌పర్ట్ కన్నయ్య నాయుడుతో కలిసి సుంకిశాల ప్రాజెక్టు పనులను పరిశీలించారు. పైపులైను నిర్మాణ నాణ్యతలో రాజీ పడకూడదని అధికారులకు సూచించారు. వర్షాకాలం సమీపించిన తరుణంలో పైపు విస్తరణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. సుంకిశాల పునర్నిర్మాణంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రీడిజైనింగ్‌కు సంబంధించిన వివరాలను నిపుణులతో చర్చించారు. అనంతరం నాగార్జున సాగర్ జలాశయం వైపు ఉన్న టన్నెలింగ్ ప్లగ్గింగ్ పనులను పరిశీలించారు. అలాగే ప్రతీ టన్నెలింగ్ వద్ద గేట్ల నిర్మాణం, డిజైన్లకు సంబంధించిన వివరాలను నిపుణు డు కన్నయ్య నాయుడుతో చర్చించారు.

PUBLIC NOTICE

General public to take Notice that my clients – M/s. KBR Educational Society (represented by its Correspondent Mr. C.N. Gaja Mohan), M/s. Sri Deevan Resorts and Hotels Limited, Smt. C.N. Lavanya, and Mr. C.N. Soma Sekhar Reddy – are the absolute owners and possessors of land situated in Sy. No. 154/1/A, measuring Ac. 07.12 Guntas, located in Kokapet Village, Rajendra Nagar Mandal, Ranga Reddy District. My clients have filed a Writ Petition (WP No. 5942 of 2023) before the Hon'ble High Court of Telangana seeking a Writ of Mandamus against M/s. Green Build Developers (represented by its partners Mr. Bhumireddy Mohan Reddy and Mr. Y. Hanumantha Reddy), Mr. D. Kishore, and others. The Hon'ble High Court, through its order dated 02.03.2023 in I.A. No.1 of 2023 in WP No. 5942 of 2023, has granted Status Quo orders restraining the above-named parties from alienating the schedule property.

It is brought to public attention that Mr. D. Kishore and others have no title or possession to the said property. Further, M/s. Green Build Developers had entered into an Agreement of Sale dated 09.07.2021 with the said D. Kishore, which is currently under adjudication in WP No. 37627 of 2015 before the Hon'ble High Court of Telangana. My clients have also challenged the execution of certain Sale Deeds and Endorsements, specifically Document Nos. 7/2023 and 8/2023, as null and void, along with the mutation of Khata No. 60210 infavor of M/s. Green Build Developers. The ROR Appeal filed by Jagadeswarappa in WP No. 37627 of 2015 is still pending before the Hon'ble High Court. It is further Notified that criminal proceedings are pending against Mr. Bhumireddy Mohan Reddy and others under Crime No. 176 of 2023 dated 10.02.2023 before the SHO, Narsingi Police Station, under Sections 455, 447, 323, 365 read with 34 and 120B of the IPC. It is deliberate violation of order of status quo dated 02.03.2023 and the order of Injunction not to alienate the schedule property order dated 18.10.2023 by the Hon'ble High Court of Telangana. M/s. Green Build Developers represented by its partners Mr. Bhumireddy Mohan Reddy and Y. Hanumantha Reddy in resorting to entering into Agreement of sales and collecting huge amounts from gullible purchasers.

Therefore, the general public is hereby cautioned not to engage in any transactions with M/s. Green Build Developers or their associates with respect to the above-mentioned schedule property, in light of the Hon'ble High Court's Status Quo order dated 02.03.2023 in I.A. No. 1 of 2023 in WP No. 5942 of 2023.

SCHEDULE OF PROPERTY

All the land measuring Ac. 07.12 Guntas in Sy. No. 154/1/A of Kokapet Village, Rajendra Nagar Mandal, Ranga Reddy District, Telangana State.

Boundaries: East – Land in Sy. No. 154 part, **West** – Land in Sy. No. 154 part, **North** – Land in Sy. No. 154 part, **South** – Road leads to Osman Sagar.

K. RAGHAVACHARYULU & ASSOCIATES
Advocates Supreme Court & High Courts
Plot No.23, Nandagiri Hills, HUDA, Road No.69, Jubilee Hills, Hyderabad-500033, Telangana. Mob: **+91 9618841414 / 9494367888**. Email: **kradvocates@gmail.com**

మోడలింగ్ పేరుతో ముంచేస్తారు..!

- ఆన్‌లైన్ మోడల్‌హంట్‌తో వల..
- పిల్లలకు సినిమాలు, టీవీల్లో అవకాశాలంటూ గాలం..
- ఆశచూపి లక్షలు దోచేస్తున్న సైబర్ నేరగాళ్లు

సోషల్ మీడియా ప్రకటనలను నమ్మొద్దు..

గుర్తుతెలియని వ్యక్తులు ఆన్‌లైన్‌లో స్క్రీన్ టెస్ట్ చేసి వెంటనే ప్రముఖ వ్యాపార సంస్థలో మోడల్‌గా అవకాశమిస్తామంటే నమ్మవద్దని సైబర్ పోలీసులు చెప్పారు. ఫేస్‌బుక్, వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్ వంటి సోషల్‌మీడియా వేదికలుగా ప్రమోషనల్ ఈవెంట్ల కోసం పిల్లలకు అవకాశం ఇస్తామంటూ ఇచ్చే ప్రకటనలు చూసి మోసపోవద్దని వారు సూచించారు. వ్యక్తిగత ఇంటర్వ్యూలు, ఆడిషన్స్ లేకుండా గుర్తు తెలియని వ్యక్తులు మోసం చేయడానికి వ్యక్తిగత వివరాలు సేకరిస్తారని, పిల్లల వీడియోలు, ఫొటోలు పంపమని అడిగినప్పుడు జాగ్రత్తగా ఉండాలని పోలీసులు చెప్పారు. ఎటువంటి వ్యక్తిగత ఇంటర్వ్యూలు లేకుండా అవకాశం కల్పిస్తామని, డబ్బులు డిపాజిట్ చేయమని అడిగితే అది మోసమని గ్రహించి తమకు సమాచారమివ్వాలని సైబర్ పోలీసులు సూచించారు.

సిటీబ్యూరో, మే 27 (నమస్తే తెలంగాణ): సికింద్రాబాద్‌కు చెందిన ఓ గృహిణి.. ఫేస్‌బుక్‌లో ప్రకటన చూసింది. అందులో నంబర్‌ను సంప్రదిస్తే హెచ్‌అండ్‌ఎం, అజియో, జరాకిడ్స్, మదర్‌కేర్ వంటి ప్రముఖ సంస్థల కోసం మోడలింగ్ హంట్ నిర్వహిస్తున్నామని ఓ మహిళ చెప్పింది. అక్కడ రాణిస్తే మీ పిల్లలకు సినిమాల్లో, టీవీల్లో అవకాశాలు దక్కుతాయంటూ నమ్మించింది. ఇందుకోసం పిల్లల ఫొటోలు పంపమని అడిగింది. దీనికి బాధితురాలు ఫొటోలు పంపుతూ ఆమె చెప్పినట్లుగా టెలిగ్రామ్‌లో ఒక యాప్ డౌన్‌లోడ్ చేసింది. మోడలింగ్‌కు అవసరమైన డ్రెస్సులు పంపి వాటిని ధరించి ఫొటోలు పంపమని చెప్పగా పంపింది. ఆ తర్వాత డిపాజిట్ల పేరుతో బాధితురాలి నుంచి రూ.3లక్షలు దోచుకుంది.

ఇలాంటి ఘటనలు వారానికి ఒక ట్రెండు నగరంలో జరుగుతున్నాయని, కొన్ని ఘటనలకు సంబంధించిన ఫిర్యాదులు సైబర్‌క్రైమ్ పోలీస్‌స్టేషన్ల వరకు రావడంతో ఇటువంటి మోసాలు వెలుగు చూస్తున్నాయని సైబర్ పోలీసులు తెలిపారు. హైదరాబాద్ నగరంలో ఇలాంటి మోసాలు సర్వసాధారణమైపోయాయని పేర్కొన్నారు. అయితే లక్షల రూపాయలు కోల్పోయినవారు ఫిర్యాదుకు ముందుకు వస్తున్నప్పటికీ.. వేల రూపాయలు నష్టపోతున్న వారు గప్‌చుప్‌గా ఉంటున్నారు. నమ్మి మోసపోయామంటూ స్నేహితులు, బంధువుల వద్ద చెప్పుకుని బోరుమంటున్నారు తప్ప.. పోలీసుల వరకు రావడం లేదు.. వచ్చినా ఫిర్యాదు లేకుండా మార్గం చూడమని అడుగుతున్నట్లు తెలిసింది.

సైబర్.. సరికొత్త మోసాలు

ఈ మధ్యకాలంలో మోడలింగ్‌పై ఉన్న ఆసక్తి, తల్లిదండ్రుల్లో ఉన్న ఉత్సాహాన్ని గమనించిన సైబర్ నేరగాళ్లు.. ఆ బలహీనతలను ఆసరాగా చేసుకుని అందినంత డబ్బులు దోచుకుంటున్నారు. ఆన్‌లైన్ మోడల్‌హంట్ అనే పేరుతో సరికొత్త మోసాలకు తెరదీశారు. ఆన్‌లైన్లో సంప్రదింపుల తర్వాత టెలిగ్రామ్‌లో యాప్స్ డౌన్‌లోడ్ చేసుకోమంటారు. అటునుంచి కొన్ని డ్రెస్సులు పంపించి.. వాటిని ధరించి ఫొటోలు దిగమని.. అవి తమకు తిరిగి పంపాలని చెబుతారు. ఇదంతా పూర్తిగా నమ్మించేందుకు చేస్తుంటారు. అసలు తమను సంప్రదిస్తున్న వ్యక్తులెవరో కూడా బాధితులకు తెలియదు. వారు పంపిన డ్రెస్సులు వేసుకుని .. అందుకోసం కొన్ని డబ్బులు కట్టి ..తిరిగి ఫొటోలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తారు. ఇదంతా పదినుంచి పదిహేనురోజుల వ్యవహారం. సైబర్ నేరగాళ్లు తమకు డబ్బులు దోచుకున్నాక... బాధితులు వారిని సంప్రదించాలని ప్రయత్నిస్తే స్పందించరు. దీంతో సైబర్‌క్రైమ్ పోలీస్‌స్టేషన్‌కు వస్తుంటారు. ఇలాంటి కేసులు వారానికి ఒకట్రెండు, సైబర్‌వారియర్స్ వద్దకు 10-15 కేసులు వస్తున్నాయని సైబర్ పోలీసులు తెలిపారు. లక్షకుపైగా కోల్పోయిన వారు సైబర్‌క్రైమ్ పీఎస్‌కు , అంతకంటే తక్కువ కోల్పోయిన వారు లోకల్ పీఎస్‌లో ఫిర్యాదు చేస్తున్నారని వారు చెప్పారు.

ఏసీబీ కోర్టుకు డీఎస్పీ, ఇన్‌స్పెక్టర్‌లు

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, మే 27 (నమస్తే తెలంగాణ): సూర్యపేట డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె.పార్థసారథితో పాటు ఇన్‌స్పెక్టర్ పి.వీరరాఘవులును మంగళవారం ఏసీబీ కోర్టు ఏడుట జైలు అధికారులు హాజరుపర్చారు. డబ్బులివ్వమని డిమాండ్ చేయడం కూడా నేరమేనని రిమాండ్ కేసు డైరీలో పేర్కొన్నారు. వచ్చేనెల 16వరకు జ్యుడీషియల్ కస్టడీని పొడిగిస్తూ ఏసీబీ కోర్టు జడ్జి ఉత్తర్వులు జారీ చేశా రు. మంగళవారంనాటితో తొలి 14రోజులపాటు జ్యుడీషియల్ కస్టడీ పూర్తయిన సందర్భంగా మరోసారి నిందితులిద్దరినీ ఏసీబీ కోర్టు ఎదుట హాజరుపర్చారు. సూర్యపేట 2-టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుదారుడిపై నమోదైన కేసులో తనను అరెస్ట్ చేయకుండా 35(3) బీఎన్‌ఎస్‌ఎస్ కింద నోటీసులివ్వాలని, స్కానింగ్ సెంటర్‌ను యథావిధిగా నడుపుకునేందుకు వెసులుబాటు కల్పించాలని పోలీసు అధికారులను కోరడం జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నా డు. కాగా..సదరు అధికారులు రూ.25లక్షలు డిమాండ్ చేసి రూ.16 లక్షలకు కుదించి చెల్లించాలని డిమాండ్ చేసినట్టు ఏసీబీకు ఫిర్యాదు చేశాడు. తన వద్ద అంత పెద్దమొత్తంలో డబ్బు లేకపోవడంతో ఏసీబీ అధికారులను ఆశ్రయించి వారిపై ఫిర్యాదు చేసినట్టు వివరించాడు. పూర్తిస్థాయిలో విచారణ చేపట్టిన ఏసీబీ అధికారులు సాక్ష్యాధారాలను సేకరించిన అనంతరం నిందితులపై కేసు నమోదు చేశారు. నాంపల్లిలోని ఎస్పీఈ ఏసీబీ కోర్టు ఎదుట ఏసీబీ అధికారులు హాజరుపర్చగా జడ్జి 14రోజులపాటు జ్యుడీషియల్ కస్టడీకి తరలించిన విషయం తెలిసింది.

ఫతేనగర్ వంతెన మెట్లు కూల్చివేత..

సిటీబ్యూరో, మే 27(నమస్తే తెలంగాణ): శిథిలావస్థకు చేరిన ఫతేనగర్ వంతెన మెట్లను హైడ్రా కమిషనర్ రంగనాథ్ మంగళవారం పరిశీలించి.. కూల్చివేయించారు. శిథిలావస్థకు చేరుకున్న వంతెన మెట్లపై నుంచి దిగుతుండగా సోమవారం అవి విరిగిపడి ఇరువురికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన నేపథ్యంలో కమిషనర్ మెట్ల మార్గాన్ని పరిశీలించారు. ప్రతి ఆదివారం సనత్‌నగర్‌లో సంత జరుగుతుందని, ఆ సమయంలో వందలాదిమంది మెట్ల మార్గాన్ని వినియోగిస్తారని స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. శిథిలావస్థకు చేరుకున్న మెట్లపై నుంచి రాకపోకలు సాగించడం మంచిదికాదని భావించిన కమిషనర్ .. వాటిని పూర్తిగా తొలగించాలని హైడ్రా అధికారులను ఆదేశించారు. దీంతోపాటు నగరంలో శిథిలావస్థకు చేరిన నిర్మాణాల విషయంలో సివిల్ ఇంజినీరింగ్ విభాగం నిపుణులతో తనిఖీ చేయించి ప్రమాదకరంగా మారకముందే వాటిని తొలగించాలని కమిషనర్ అధికారులకు సూచించారు. కమిషనర్ ఆదేశాలతో ఫతేనగర్ వంతెనకు ఆనుకుని నిర్మించిన మెట్లను జేసీబీతో హైడ్రా డిజాస్టర్ సిబ్బంది తొలగించారు. కొత్తగా అక్కడ మెట్లు నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తామని స్థానిక కార్పొరేటర్ సతీశ్‌గౌడ్ చెప్పారని హైడ్రా అధికారులు తెలిపారు.

ఎనిమిదేళ్ల బాలుడికి బ్లడ్ క్యాన్సర్

- ఇప్పటి వరకు రూ.7లక్షలు ఖర్చు.. మరో రూ.30 లక్షల వరకు అవసరం..
- డబ్బులు లేక తల్లిదండ్రులు విలవిల.. దాతలు ఆదుకోవాలని వేడుకోలు..

బంజారాహిల్స్‌లోని రెయిన్‌బో ఆస్పత్రిలో శ్రీహాన్‌తో తల్లిదండ్రులు శ్యామ్, స్రవంతి

బంజారాహిల్స్, మే 27: 'అమ్మా రేపటి నుంచి నాకు సమ్మర్ హాలీడేస్.. అమ్మమ్మ వాళ్ల ఊరికి వెళ్దాం..' అంటూ ఉత్సాహంగా వచ్చిన కొడుకు రాత్రయ్యే సరికి అత్యంత ప్రమాదకరమైన వ్యాధి క్యాన్సర్‌తో బాధపడుతున్నట్లు తేలడంతో ఆ తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు. వారిది మధ్యతరగతి కుటుంబం. పిల్లలకు చదువు చెప్పించడమే గగనం. అలాంటిది ఆస్పత్రిలో చేరిన బాబుకు నెలరోజుల్లోనే సుమారు రూ.7 లక్షలదాకా ఖర్చవగా, పూర్తిగా నయం కావాలంటే మరో రూ.30లక్షల వరకు అవసరం ఉంటుందని వైద్యులు చెప్పారు. దీంతో వారు ఏమీ చేయాలో తెలియక దాతలు ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం, మాచన్నపల్లికి చెందిన బండారి శ్యామ్ ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తుంటాడు. భార్య స్రవంతి ఇంట్లోనే టైలరింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి కుమార్తె తేజస్విని(12), కుమారుడు శ్రీహాన్(8) ఉన్నాడు. శ్రీహాన్ రెండో తరగతి పూర్తై 3వ తరగతిలో చేరాడు. ఈ క్రమంలో ఆ కుటుంబానికి ఊహించని ఉపద్రవం ఎదురయింది. గత నెల 18న స్కూల్ నుంచి ఉత్సాహంగా తిరిగి వచ్చిన శ్రీహాన్.. రేపటినుంచి స్కూల్‌కు సెలవులు ఇచ్చారు.. ఎక్కడికి వెళ్దాం అమ్మా.. అంటూ అడిగాడు. అప్పుడు శ్రీహాన్ వంటిమీద నల్లని మచ్చలు గమనించిన తల్లి స్రవంతి.. సాయంత్రం స్థానికంగా ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకువెళ్లగా రక్తపరీక్షలు చేసిన వైద్యులు బ్లడ్ క్యాన్సర్ కావచ్చని అనుమానాలు వ్యక్తం చేశారు. వెంటనే బంజారాహిల్స్‌లోని రెయిన్‌బో హాస్పిటల్‌కు తీసుకువచ్చారు. అక్కడ బాలుడికి పరీక్షలు నిర్వహించిన వైద్యులు బ్లడ్ క్యాన్సర్ అని నిర్ధారించారు. ప్లేట్‌లెట్స్, రక్తాన్ని ఎక్కించడంతోపాటు కీమో థెరపీని అందజేస్తున్నారు. హైరిస్క్‌లో ఉన్నాడని వైద్యులు చెప్పారు. నెల రోజుల్లోనే సుమారు రూ.7లక్షల దాకా ఖర్చయిందని బాలుడి తండ్రి శ్యామ్ తెలిపాడు. ఇప్పటి వరకు తెలిసినవారి వద్ద అప్పులు తేగా.. ఇక అప్పు పుట్టే పరిస్థితి లేదని కన్నీళ్లపర్యంతమయ్యాడు. బాలుడి తల్లిదండ్రుల పరిస్థితి చూసిన రెయిన్‌బో వైద్యులు సోమాజిగూడలోని ఓ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులతో మాట్లాడి వసతిని కల్పించారు. సోమాజిగూడ నుంచి నాలుగురోజులకు ఒకసారి వచ్చి కీమో థెరపీతో పాటు చికిత్స అందిస్తున్నారు. కీమో థెరపీతో తగ్గకపోతే బోన్ మ్యారో మార్చిడీ సర్జరీ చేయాల్సి ఉంటుందని, సదరు సర్జరీకి రూ.12లక్షల దాకా ఖర్చవడంతో పాటు ఆ తర్వాత మందులు, ఇంజెక్షన్ల కోసం లక్షలాది రూపాయలు ఖర్చవుతుందని తల్లిదండ్రులు తెలిపారు. ఎవరైనా దాతలు సాయం అందిస్తేనే తమ కొడుకు బతుకుతాడని కన్నీళ్లతో వేడుకున్నారు. ఎవరైనా దాతలు తమ బాబును బతికించాలని వేడుకుంటున్నారు. తమకు సాయం చేయదలుచుకునేవారు ఫోన్: 9963991194కు ఫోన్ చేయాలని వారు కోరుతున్నారు.

పట్టుకున్నాం.. విడిచిపెడ్తాం..!

రూ.25లక్షలు ఇస్తే ఓకే.. లేకుంటే సీజ్ చేయడమే..!

పట్టుకున్న బంగారం విడిచిపెట్టడానికి పోలీసుల బేరాలు

సిటీబ్యూరో/చార్మినార్, మే 27(నమస్తే తెలంగాణ): కేజీలకు కేజీలు బంగారం తెచ్చారు... అంతా జీరోబిల్లులే... పట్టుకున్నాం కదా.. మరి మాకేంటి... మీ బంగారం మీకు కావాలంటే రూ.25లక్షలు ఇవ్వండి... లేకుంటే పైకి చెప్తాం.. సీజ్ చేస్తాం... ఇది పోలీసుల బెదిరింపు. నాంపల్లి వద్ద సోమవారం సాయంత్రం పట్టుకున్న 20కిలోల బంగారంపై పోలీసులు సదరు మధ్యవర్తితో బేరాలు సాగిస్తున్నట్లు సమాచారం. చార్మినార్ పరిసరప్రాంతాల నుంచి నాంపల్లి మీదుగా తీసుకెళ్తున్న బంగారాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. ఇందులో ఇంత బంగారం ఉందా అని వారే ఆశ్చర్యపోయారు. ఈ బంగారాన్ని ముంబైకి చెందిన ఓ వ్యాపారికి జీరోబిల్లులో ఇచ్చేందుకు తీసుకెళ్తుండగా పోలీసులు పట్టుకోవడంతో మధ్యవర్తి లబోదిబోమన్నాడు. బంగారం వదిలేస్తే అడిగినంత ఇస్తానన్నడంతో పోలీసులు రూ.25లక్షలు డిమాండ్ చేసినట్లు సమాచారం. అయితే ఆ మధ్యవర్తి తాను రూ.15లక్షల వరకు ఇస్తానని చెప్పినా.. భారీ మొత్తంలో పట్టుకున్నాం.. పోతే పెద్దగానే పోతుంది... 25 లక్షలు ఇవ్వాల్సిందేనంటూ పట్టుబట్టారని తెలిసింది. బంగారం ఏ వ్యాపారి దగ్గరనుంచైతే తెస్తున్నారో అతను మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు. తాను బంగారం మధ్యవర్తితో పంపానని అతనిదే బాధ్యత అంటూ పక్కకు తప్పుకుంటున్నట్లు తెలిసింది. ఈ విషయంలో పోలీసులు సదరు వ్యాపారిని సంప్రదిస్తే నాకేం తెలియదని బుకాయించాడట. టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్న బంగారం విషయంలో ముంబై వ్యాపారి కూడా మరో రెండురోజులు చూసి వెనక్కు వెళ్లిపోతానని మధ్యవర్తిపై ఒత్తిడి తెస్తున్నాడని తెలిసింది. దీంతో అటు అసలు వ్యాపారి, ఇటు ముంబై వ్యాపారిని సమన్వయం చేసుకుంటూ పోలీసులకు అడిగినంత ఇచ్చుకుని బయటపడడానికి మధ్యవర్తి ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ విషయం ఉన్నతాధికారులకు తెలిసిందా లేదా అనేది మాత్రం ప్రస్తుతం సస్పెన్స్‌గానే మిగిలింది. బేరం కుదిరి డబ్బులు వస్తే గప్‌చుప్‌గా క్లోజ్ చేయాలని, లేదంటే పట్టుకున్న బంగారం బయటకు చెప్పి రివార్డులైనా మిగుల్చుకోవాలని ఖాకీలు చర్చిస్తున్నారట. మరి ఈ వ్యవహారంపై నగర కమిషనర్ సీవీ ఆనంద్ ఎలా స్పందిస్తారో చూడాలి.

మున్సిపల్ సిబ్బందిపై దాడి.. కేసు

ఉప్పల్, మే 27 : మున్సిపల్ సిబ్బందిపై దాడికి పాల్పడిన వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మంగళవారం ఉదయం 7:30 నుంచి 8 గంటల సమయంలో శానిటరీ డిపార్ట్మెంట్ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, జీహెచ్‌ఎంసీ పారిశుధ్య సిబ్బంది కలిసి రాంరెడ్డినగర్ కూడలి వద్ద రోడ్డుపై వేసిన చెత్తను శుభ్రం చేశారు. అనంతరం అక్కడే నివసించే మణెమ్మ అనే మహిళ తన ఇంట్లో ఉన్న చెత్తను తీసుకువచ్చి అక్కడ వేయడానికి ప్రయత్నించగా, అక్కడ చెత్త వేయవద్దని మీ ఇంటి వద్దకు వచ్చే ఆటోలో వేయాలని సూచించారు. శుభ్రం చేసిన రోడ్డుపైన చెత్త వేస్తే పెనాల్టీ విధిస్తామని ఫీల్డ్ అసిస్టెంట్ చెప్పడంతో మణెమ్మ కోపగించుకొని ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్‌తో ఘర్షణకు దిగారు. తాను అక్కడే చెత్త వేస్తానని వాగ్వాదానికి దిగింది. దీన్ని అక్కడే ఉన్న పారిశుధ్య సిబ్బంది అడ్డుకోబోయారు. గమనించిన మణెమ్మ భర్త యాదగిరి, కొడుకు రాము, ఇతర కుటుంబ సభ్యులు ఒక్కసారిగా వచ్చి ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ మొబైల్ ఫోన్ ధ్వంసం చేసి.. పారిశుధ్య సిబ్బంది లక్ష్మి, జానకి, దేవి, సుజాత, జంగమ్మ , అశోక్‌లపై దాడి చేశారు. ఈ విషయంలో ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మణెమ్మ , ఆమె కుటుంబ సభ్యులపై ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

రామంతాపూర్ : హబ్సిగూడ డివిజన్, రాంరెడ్డినగర్‌లో రోడ్డుపై చెత్త వేయవద్దు అన్న పారిశుధ్య కార్మికులపై, సూపర్‌వైజర్‌పై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజా వాణి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన.. వారిని పరామర్శించారు. రోడ్డుపై చెత్త వేయవద్దన్న సూపర్‌వైజర్ శ్రీనివాస్, కార్మికులపై దుర్భాషలాడి, దాడిచేశారన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నగర సీపీ ఆనంద్

బక్రీద్‌ను ప్రశాంతంగా జరుపుకోవాలి..

సమన్వయ సమావేశంలో నగర సీపీ ఆనంద్

సిటీబ్యూరో, మే 27(నమస్తే తెలంగాణ): హైదరాబాద్ నగరంలో బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని నగర సీపీ సీవీ ఆనంద్ కోరారు. ఈ మేరకు పండుగ నేపథ్యంలో మంగళవారం పలు ప్రభుత్వ శాఖలు, మతపెద్దలతో హైదరాబాద్ సిటీ పోలీసులు సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీపీ సీవీ ఆనంద్ అధ్యక్షత వహించి.. నగరంలో బక్రీద్ ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. జంతువుల అక్రమ రవాణాను అరికట్టడానికి భద్రతా కారణాల దృష్ట్యా కమిషనరేట్ చుట్టూ తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు.ఈ సమావేశంలో లా అండ్ ఆర్డర్ అడిషనల్ సీపీ విక్రమ్‌మాన్‌సింగ్, జీహెచ్‌ఎంసీ చార్మినార్ జోనల్ కమిషనర్ రఘుప్రసాద్, ఖైరతాబాద్ ఆర్టీవో 2 డాక్టర్ మల్లేశ్వరి, పశుసంవర్ధకశాఖ అదనపు డైరెక్టర్ డాక్టర్ బాబు బేరి, రంగారెడ్డి జిల్లా వెటర్నరీ అధికారి సోమిరెడ్డి, ఎమ్మెల్యేలు మజిద్‌హుస్సేన్, కౌసర్ మోహియుద్దీన్, జుల్ఫికర్ అలీ, జాఫర్ హుస్సేన్ మేరాజ్, ఎమ్మెల్సీ మీర్జారహమత్ అలీబేగ్, మతపెద్దలు, ఖురేషీలు, మౌలానా, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ విద్యార్థికి 2.6 లక్షల సైబర్ చీటింగ్

సిటీబ్యూరో, మే 27 (నమస్తే తెలంగాణ): టెక్‌మహేంద్రలో ఉద్యోగం ఇప్పిస్తానంటూ నమ్మించి ఓ డిగ్రీ విద్యార్థికి సైబర్‌నేరగాళ్లు రూ.2.6 లక్షలు బురిడీ కొట్టించారు. వివరాల్లోకి వెళ్తే .. గడ్డి అన్నారం పోచమ్మ బస్తీకి చెందిన బాధితుడు డిగ్రీ చదువుతూ ఉద్యోగం కోసం ప్రయత్నిస్తూ ..తన బయోడేటాను జాబ్‌పోర్టల్స్‌లో అప్‌లోడ్ చేశాడు. ఈ క్రమంలో గుర్తుతెలియని వ్యక్తి నుంచి బాధితుడికి ఫోన్ వచ్చింది. తన పేరు పోలవరపు సురేశ్ అని చెప్పి టెక్ మహేంద్రలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా ఉద్యోగం ఉందని, నెలకు రూ.35వేల వరకు జీతం అని నమ్మించాడు. మూడు రోజుల్లో ఆఫర్ లెటర్ ఇప్పిస్తానని, అయితే కొంత ఖర్చవుతుందంటూ చెప్పాడు. దానికి సరేనంటూ బాధితుడు చెప్పగా ఆధార్ కార్డు, బయోడేటాతో పాటు రూ.25 వేలు అడ్వాన్స్‌గా పంపాలని, ఆఫర్ లెటర్ వచ్చిన తరువాత మరో రూ.25 వేలు ఇవ్వాలని షరత్ పెట్టాడు. దీంతో ఆ విద్యార్థి.. రూ. 25 వేలు చెల్లించిన తరువాత.. మొత్తం డబ్బులిస్తేనే ఆఫర్ లెటర్ ఇస్తారంటూ చెప్పగా రూ. 50 వేలు ఇచ్చాడు. ఆ తరువాత మరిన్ని డబ్బులు కావాలంటూ దఫ దఫాలుగా రూ. 2.6 లక్షలు వసూలు చేశాడు. ఇంకా డబ్బులు అడుగుతుండడంతో ఇదంతా మోసమని గుర్తించిన బాధితుడు రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

వీసా ఇంటర్వ్యూలో సాయం చేస్తానంటూ..

బంజారాహిల్స్, మే 27: వీసా ఇంటర్వ్యూలో సాయం చేస్తానంటూ డబ్బులు వసూలు చేసి మోసం చేసిన వ్యక్తిపై బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదయింది. వివరాల్లోకి వెళ్తే.. గచ్చిబౌలిలో నివాసం ఉంటున్న కాసా ప్రణయ్ యాదవ్ అమెరికాలోని రూట్జర్ యూనివర్సిటీలో ఎంఎస్ చేసేందుకు ఇటీవల వీసా దరఖాస్తు చేసుకున్నాడు. సయ్యద్ బషీర్ అనే వ్యక్తిని కన్సల్టెంటింగ్ సంస్థ నియమించింది. కాగా వీసా ఇంటర్వ్యూలో సాయం చేస్తానని, వీసా అధికారులతో మాట్లాడి ఒకే ఒక ప్రశ్న అడిగేలా చూస్తానంటూ బషీర్ నమ్మబలికాడు. దీనికోసం రూ.30వేలు తీసుకున్నాడు. అయితే వీసా ఇంటర్వ్యూలో ఏకంగా ఏడు ప్రశ్నలు వేయడంతోపాటు వీసా దరఖాస్తును రిజెక్ట్ చేశారు. దీంతో తనవద్ద డబ్బు తీసుకుని మోసం చేశాడంటూ బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

నకిలీ సర్టిఫికేట్ల కేసు దర్యాప్తునకు బృందం

సిటీబ్యూరో, మే 27 (నమస్తే తెలంగాణ): నకిలీ సర్టిఫికేట్లు, నకిలీ సేల్‌డీడ్స్ కేసులో లోతైన దర్యాప్తు జరిపేందుకు రాచకొండ పోలీసులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. వారం రోజుల క్రితం ఎల్బీనగర్ ఎస్‌ఓటీ, సరూర్‌నగర్ పోలీసులు సంయుక్తంగా నకిలీ సర్టిఫికేట్లు తయారు చేస్తున్న ముఠాలో ఆరుమందిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అరెస్టైయిన వారిని కోర్టు అనుమతితో పోలీస్ కస్టడీలోకి తీసుకున్న సరూర్‌నగర్ పోలీసులు వారిచ్చిన సమాచారంతో మరో ఐదు మందిని కూడా అరెస్ట్ చేశారు. అయితే ఈ ముఠా 280 నకిలీ సేల్ డీడ్స్ తయారు చేయడంతో, అవి ఎక్కడెక్కడ వాడారు, ఎవరు వాడారు అని పూర్తిస్థాయిలో విశ్లేషణ చేసేందుకు ఈ కేసు దర్యాప్తునకు ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ప్రధాన ముఠా సభ్యులను మరోసారి కస్టడీలోకి తీసుకునే అవకాశాలున్నాయి.

కెనడాలో ఉద్యోగాల పేరుతో మోసం

రూ.45లక్షలు తీసుకుని బోర్డు తిప్పేసిన కన్సల్టెన్సీ

అల్వాల్ లయోలా కాలేజి వద్ద విద్యార్థుల నిరసన

మల్కాజిగిరి, మే 27: కెనడాలో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించిన ఓ